


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 15-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 316 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పేదరికం నుంచి
# స్వాతంత్ర్యం సాధించాలి

- త్రివర్ణ పతాకం మన దేశానికి ప్రతినిధి
- మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండాలి
- పంద్రాగస్టుకు ప్రజలకు రాష్ట్రపతి శుభాకాంక్షలు

### రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



న్యూఢిల్లీ : మనం పేదరికం నుంచి స్వాతంత్ర్యం సాధించాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పిలుపునిచ్చారు. భారతదేశ 72వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఆయన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులర్పించారు. దేశ ప్రజలందరినీ అభినందించారు. రైతులు, పోలీసులు, సైనికులు, ప్రజలు తమ తమ రంగాల్లో విశేష కృషి చేస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారన్నారు.

ఆగస్టు 15 ప్రతి భారతీయుడికీ అత్యంత పవిత్రమైనదని తెలిపారు. త్రివర్ణ పతాకం మన దేశానికి ప్రతినిధి అని చెప్పారు. మన పూర్వీకులు, స్వాతంత్ర్య సమర

తరువాయి 2లో..

# జనం.. జగన్.. ప్రభంజనం

### గన్నవరంమెట్టలో ప్రారంభమైన యాత్ర తరలివచ్చిన అశేష ప్రజానీకం

### అడుగడుగునా జననేతకు నీరాజనాలు



నాతవరం : విశాఖ జిల్లాలో మంగళవారం వైయస్సార్ సిపి అధ్యక్షుడు వైయస్.జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించారు. నర్సీపట్నం నియోజకవర్గం గన్నవరం మెట్ట జగన్‌కు నర్సీపట్నం వైసిపి కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ గన్నవరం మెట్ట వద్ద ప్రారంభమైన యాత్ర శరభవరం గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. భారీ జనసందోహం వద్ద జగన్ పాదయాత్ర సాగింది. ఎక్కడికక్కడ మహిళలు జగన్‌కు హారతులు పట్టారు. యువకులు ఉత్సాహంగా ఆయన వెంట నడిచారు. అనంతరం శృంగవరం చేరుకొని లక్ష్మి అనే దివ్యాంగురాలి వద్ద వినతిపత్రం స్వీకరించారు.

దివ్యాంగులను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం శృంగవరం వద్ద మధ్యాహ్నం విరామం అనంతరం మళ్లీ యాత్ర ప్రారంభమైంది. ఎర్రవరం వరకూ యాత్ర కొనసాగింది. అక్కడ రాత్రి జగన్ బస చేశారు. ఈ

తరువాయి 2లో..

### పాదయాత్రలో చేతివాటం

జననేత జగన్మోహన్ రెడ్డి నిర్విరామంగా కొనసాగిస్తున్న ప్రజా సంకల్ప యాత్రకు అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ప్రియతమ నేతను చూసేందుకు, ప్రజానేతకు మద్దతు తెలిపేందుకు వైకాపా శ్రేణులతో పాటు వైకాపా అభిమానులు, కార్యకర్తలు గ్రామ గ్రామాల నుండి తండోపతండాలుగా

తరువాయి 2లో..




# ఏడు సిద్ధాంతాలు ..12 హామీలు..

### మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు .. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తాం
### కాపు రిజర్వేషన్లపై హామీ .. జనసేన మేనిఫెస్టో విడుదల

భీమవరం : వచ్చే సాధారణ ఎన్నికలే లక్ష్యంగా జనసేన అధినేత, నటుడు పవన్ కల్యాణ్ ముందుకు వెళుతున్నారు. పోరాట యాత్ర పేరుతో ఏపీలోని జిల్లాల్లో పర్యటిస్తోన్న పవన్ రెండు రోజుల కిందట తొలిసారిగా హామీల గురించి మాట్లాడారు. ప్రస్తుతం పశ్చిమగోదావరిలో పర్యటిస్తోన్న జనసేనాని తన ఎన్నికల మేని ఫేస్టోను విడుదల చేశారు. మంగళ వారం భీమవరంలోని మావుళ్లమ్మను దర్శించుకున్న పవన్, అనంతరం మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఎన్నికలకు కొద్ది నెలలుండగానే పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయడం గమనార్హం. అయితే, ఎన్నికల సమయంలో తుది మేనిఫెస్టోను మరో సారి విడుదల చేస్తామని పవన్ ఇప్ప టికే చెప్పారు. ఉత్తరాంధ్ర నుంచి జిల్లాల్లో వరుస

తరువాయి 2లో..

GOVT. OF PUDUCHERRY

INDEPENDENCE DAY - 2018

Thiru ASHWANI KUMAR, I.A.S.,
Chief Secretary to Government
requests your presence on the occasion of
THE FLAG HOISTING
by
Thiru. V. NARAYANASAMY
Hon'ble Chief Minister
at 9.00 a.m. on Wednesday, the 15th August, 2018 followed by the Independence Day Parade at Indira Gandhi Sports Complex, Uppalam, Puducherry.

Note: Occupy your seats before 8.30 a.m. Do not bring handbags, food packets or any baggage with you Invitees having A / B / C / D / F cards may enter through the entrance of Vambakeerapalayam Road and Public may enter through the entrance of Uppalam Road.

Thiru. V. NARAYANASAMY
Hon'ble Chief Minister
cordially invites Freedom Fighters for
TEA
arranged in honour of Freedom Fighters
on the occasion of Independence Day Celebration
on Thursday, the 16th August, 2018 at 5.00 p.m.
at Kamban Kalaiarangam, Lal Bahadur Street, Puducherry.

Note: Freedom Fighters are requested to bring their Pension Book / Bank Pass Book

The de jure Transfer Day will be celebrated on Thursday, the 16th August 2018 at 9.00 a.m. at the Memorial Hall, Keezhoor, Puducherry. On the occasion, Hon'ble Chief Minister, Hon'ble Speaker, Hon'ble Ministers, Hon'ble Deputy Speaker, Members of Parliament, Members of Legislative Assembly will pay respect at the Monument. Hon'ble Chief Minister will deliver address to honour the sacrifices of the freedom fighters who have participated in the keezhoor referendum.

All are requested to kindly participate in the function

M.M. VINAYARAJ
Director of Information and Publicity

No.1818/DIP/AD(Press)ADVT./2018-19
வெளியீடு : செய்தி மற்றும் விளம்பரத்துறை, புதுச்சேரி

# వైకాపాలో చేరిన రుత్తల యర్రాపాత్రుడు



నర్సీపట్నంః రుత్తల యర్రా పాత్రుడు వైకాపా చేరికతో నూతనోత్సాహం సంతరించుకుంది. గతంలో వైఎస్ఆర్ సీపీలోనే కొంతకాలం ఉన్నప్పటికీ జగన్ సరైన ప్రాముఖ్యత ఇవ్వలేదనే నెపంతో బిజెపిలో చేరారు.

ప్రస్తుతం నర్సీపట్నం నియోజకవర్గంలో యర్రాపాత్రుని చేరుకతో గెలుగు ధీమా తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ కేంద్ర కమిటీ సభ్యుడు విజయసాయి రెడ్డి నర్సీపట్నంలో పార్టీ శ్రేణులకు తెలియజేశారు. ఇప్పటి నుంచైనా ద్వితీయ శ్రేణి నాయకలకు ప్రాముఖ్యత కల్పించి గుర్తింపు నిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఇగ్నో కోర్సులన్నీ గుర్తింపు ఉన్నవే
## యు.జి.సి జారీ చేసిన పబ్లిక్ నోటీస్‌పై వివరణ

విశాఖపట్నం : ఇగ్నో అందించే అన్ని రకాల కోర్సులకు గుర్తింపు ఉంది. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యు.జి.సి.), న్యూఢిల్లీ ఆగస్టు 9వ తారీఖున ఇగ్నో (ఇందిరా గాంధీజాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం) 2018-19 విద్యాసంవత్సరం నుండి 2022-23 విద్యా సంవత్సరం వరకు సార్వత్రిక మరియు దూరవిద్యా విధానంలో అందించే విద్యా కార్యక్రమాల నిమిత్తం జారీ చేసిన ఎఫ్.సం.1-6/2018 నంబరు గల పబ్లిక్ నోటీస్‌కు సంబంధించి ఈ క్రింది వివరణ ఇవ్వడమైనది. విశ్వ విద్యాలయాల నిధుల సంఘం (యు.జి.సి.) (దూరవిద్యా విధానం) నిబంధనలు, 2017 మొదటిభాగం, ఒకటవ నిబంధన లోని ఉప నిబంధన-2 ప్రకారం యు.జి.సి. కేవలం స్నాతక మరియు స్నాతకోత్తర స్థాయిలోని కోర్సులకు మాత్రమే గుర్తింపు జారీ చేస్తుంది. సర్టిఫికేట్ మరియు డిప్లొమా కోర్సులను వివిధ చట్టబద్ధమైన సంస్థల అనుమతితో ఇగ్నో స్వతంత్రంగా అందించవచ్చు. దీని ప్రకారం ఇగ్నో దూర విద్యా విధానంలో అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు చెల్లుబాటు అవుతాయి మరియు అయా కోర్సులు ఇకపై కూడా అందుబాటులో ఉంటాయి. ఇంతే కాకుండా, ఇగ్నో అందించే బి.ఎడ్., పోస్ట్ బేసిక్ బి.ఎస్.సి. నర్సింగ్, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ వంటి వృత్తి విద్యా కోర్సులు ఆయా చట్టబద్ధమైన సంస్థల గుర్తింపు పొందినవి మరియు వాటికి సంబంధించిన పత్రాలను యు.జి.సి. పరిగణన కోసం సమర్పించడమయినది.

## రాష్ట్ర స్థాయి తైక్వాండోలో యలమంచిలికి పతకాలు

యలమంచిలి రూరల్ః రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారిణులు జిల్లా తరపున ఆడి పతకాలు సాధించారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు చిత్తూరు జిల్లా కొండారెడ్డిపల్లెలోని శేషాద్రి కల్యాణ మండపంలో ఈ పోటీలను నిర్వహించారు. ఇందులో జిల్లా తరపున సీనియర్ విభాగంలో ప్రాతినిధ్యం వహించిన గేదెల జ్యోతి, ఉండా జయశ్రీ, జి.సంహితలు బంగారు పతకాలు, ఆర్.పల్లవి రజిత, ఆర్.యశోద, ఉండా మౌనికలు కాంస్య పతకాలు సాధించినట్లు స్థానిక కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. వీరిని న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుతరెడ్డి, జిల్లా సంఘం కార్యదర్శి ఎం.అచ్చెన్నాయుడు, తైక్వాండో క్లబ్ ప్రతినిధులు రిక్కీరీడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొళారు సాంబ తదితరులు అభినందించారు.

# నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు దోహదపడాలి

### కమిషనర్ హరినారాయణన్

**- బీచ్ లో గెడ్డలు కలిసే చోట పరిశుభ్రత పాటించండి**
**- కల్వర్ట్ లీకేజీని అరికట్టండి**
**- చెత్త లేకుండా, నీరు నిల్వ లేకుండా చూడండి**
**- దోమల నివారణ ద్వారా డెంగ్యూ, మలేరియా అరికట్టండి**
**- వర్షాల కారణంగా అందరు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండండి**

విశాఖపట్నం : విశాఖ నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు దోహదపడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. క్షేత్ర పర్యటనలో భాగంగా తాటిచెట్లపాలెం, శీలానగర్, ఆర్.కె.బీచ్ ప్రాంతాలలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తాటిచెట్లపాలెం కూడలిలోని కల్వర్ట్ లీకేజీని అరికట్టాలని యస్.ఇ వేణుగోపాల్‌ను ఆదేశించారు. అనంతరం ఆర్.కె.బీచ్‌లో గెడ్డలు కలిసేచోట పరిశుభ్రత పాటించాలని, చెత్త లేకుండా బీచ్‌ను నిర్వహించాలని జోనల్ కమిషనర్ బి.చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ గణేష్‌కుమార్ లను ఆదేశించారు. రోడ్లపై చెత్త లేకుండా, నీరు నిల్వ లేకుండా చూడాలని పేర్కొన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా నివారించి డెంగ్యూ, మలేరియా వ్యాధులను అరిట్టడానికి, నివారించడానికి ప్రజలు చొరవ చూపాలని మలేరియా, ప్రజారోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాల కారణంగా అందరు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

# జ్ఞాన భేరి పనులు వేగవంతం

### వేదిక, భోజన ఏర్పాట్లు, విద్యార్థుల సంఖ్యపై స్పష్టత

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న విజయరాజు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జ్ఞాన భేరి కార్యక్రమం ఏర్పాట్లపై మంగళవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో విస్తృత స్థాయి సమీక్ష జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజు, వైస్ చైర్మన్లు ఆచార్య నరసింహారావు, కోటేశ్వర రావులు పాల్గొన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమావేశానికి అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ విజయ రాజు మాట్లాడుతూ జ్ఞాన భేరి కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. వివిధస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పనుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ప్రధానంగా వేదిక ఏర్పాట్లు, ఎగ్జిబిషన్ స్టాల్స్, విద్యార్థుల సంఖ్య, వారికి అవసరమైన ఏర్పాట్లు, భోజన సదుపాయం, విశిష్ట అతిధుల ప్రసంగాలు, సాంస్కృతి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

కార్యక్రమంలో 12 నుంచి 15 వేల మంది విద్యార్థులు హజరు కానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. మెబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం, వీటిని నిరంతరం శుభ్రం చేయడానికి, నీటి వసతి కల్పించడానికి తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియం వెనుక భాగంలో ఉన్న మైదానాన్ని పూర్తిగా పార్కింగ్‌కు వినియోగించాలని నిర్ణయించారు. అదే విధంగా విద్య హాస్టల్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలాన్ని సైతం వాహనాల పార్కింగ్‌కు కేటాయిస్తున్నారు.విద్యార్థులకు మద్యాహ్నం భోజనంగా అందించే ఆహార పదార్థాలపై చర్చించారు. విద్యార్థులకు వెజ్ పులావ్, పెరుగన్నం, స్వీట్ ప్యాకింగ్ చేసి అందించాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులకు భోజనాలు అందించే విధంగా 30కి పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భోజన ఏర్పాట్లు, సరఫరాపై పర్యవేక్షణ చేయాలని ఏయూ వార్డెన్‌లకు బాధ్యతలు అప్పగించారు. విద్యార్థుల ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు 30కిపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని పలు పరిశ్రమల తమ నమూనాలు, సాంకేతికతలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నాయి. వీటికి ప్రత్యేకంగా 30 స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. జ్ఞాన భేరిలో పాల్గొనే విద్యార్థుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. కళాశాలల నుంచి వచ్చే విద్యార్థుల వివరాలు జ్ఞానభేరి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.యాప్‌లో వచ్చే క్యూ ఆర్ కోడ్‌ను స్కానింగ్ చేసి విద్యార్థులను ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతీ 50 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుని పర్యవేక్షణ ఉండాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఉపకులపతులు ఆచార్య వి.కేశవ రావు, ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు ప్రిన్సిపాల్స్, జెసి 2 సిరి, డీన్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఉన్నత ఆశయాలతో నూతన ఆవిష్కరణలు

### రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్




ఆంధ్రాయూనివర్శిటీ : ఉన్నత ఆశయాలతో నూతన ఆవిష్కరణలు సాధ్యపడతాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహించిన 'రోల్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ అండ్ జిఐఎస్ ఫర్ హెల్త్ మేనేజ్‌మెంట్' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక విషయాలను అవగతం చేసుకోవడానికి ఇటువంటి సదస్సులు దోహద పడతాయన్నారు. రిమోట్ సెన్సింగ్ వలన వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవడం సాధ్యపడు తుందన్నారు. డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో టెలీ మెడిసన్ ఆవశ్యకత పెరుగుతోందన్నారు. గతంలో మూఢ నమ్మకాలతో వ్యాధులను నిర్లక్ష్యం చేసేవారన్నారు. నేడు వైద్య రంగ విస్తృతితో వాధ్యులు నివారణ సాధ్యపడుతోందన్నారు. యువ తరం శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. అంతర్జాతీయ ప్రచురణలు ఎంతో గుర్తింపును తెస్తాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ జిఐఎస్ సాంకేతితను నేడు బహుల రంగాలకు వినియోగించడం జరుగుతోందన్నారు. దీని ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియజేసే విధంగా చిత్రలేఖనం పోటీలను నిర్వహిచామన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# పేదరికం నుంచి స్వాతంత్ర్యం సాధించాలి

యోధులు ఎన్నో త్యాగాలు చేశారని, దాని ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు.

మన సమాజంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. మహిళలు తమకు నచ్చిన మార్గాన్ని ఎంపిక చేసుకునే అవకాశం, స్వేచ్ఛ ఉండాలన్నారు. నారీమణులు తమ ప్రతిభాపాటవాలతో కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నా, ఉద్యోగం చేయాలనుకున్నా, విద్యా రంగంలోనైనా సరైన అవకాశాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.

ఒక వరుసలో కొందరు ఉన్నపుడు వెనుకనున్నవారు తమ ముందు ఉన్నవారి హక్కులను గౌరవించి, తమ వంతు వచ్చే వరకు వేచి చూడగలగాలని, ఆ విధంగా వేచి చూడగలిగేవారే స్వాతంత్ర్య సమర యోధులు కలలుగన్న భారతదేశాన్ని సృష్టించగలుగుతారని తెలిపారు. ఈ విధంగా చేయడం కష్టం కాదని, చాలా చిన్న ప్రయత్నమని చెప్పారు. దీనిని మన జీవితాల్లో భాగం చేసుకోవాలని తెలిపారు. సైనికులకు మెరుగైన ఆయుధాలను అందజేయగలిగినపుడు, మన దేశంలోనే రక్షణ పరికరాలను అభివృద్ధి చేసుకోగలిగినపుడు, సైనికుల సంక్షేమానికి చర్యలు తీసుకోగలిగినపుడు మన స్వాతంత్ర్య సమర యోధులు కలలు కన్న భారతదేశం సాధ్యమవుతుందన్నారు.

నేడు మన దేశంతోపాటు మనం ఎక్కడ ఉన్నామో నిర్ణయించి చెప్పే అంశాలను రాష్ట్రపతి వివరించారు. తక్షణ భవిష్యత్తు కోసమైనా, మధ్యకాలిక ప్రయోజనాల కోసమైనా సరే, మన దేశం నేడు తీసుకునే నిర్ణయాలు, వేసే పునాదులు, చేపట్టే ప్రాజెక్టులు, సాంఘిక, ఆర్థిక రంగాల్లో పెట్టే పెట్టుబడులు మన స్థానాన్ని నిర్ణయిస్తాయన్నారు.

భారతీయత కేవలం మన కోసం మాత్రమే కాదన్నారు. మన దేశం, మన నాగరికత ప్రపంచ వేదికపై నిలిపిన దానిలో భారతీయత ఓ భాగమని తెలిపారు. భారతదేశం భారతీయులదని తెలిపారు. మన దేశం కేవలం ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. మనమంతా కలిసి మన దేశంలోని ప్రతి పౌరుడికి సహాయపడదామని పిలుపునిచ్చారు. భావి తరాల కోసం మనమంతా కలిసి అడవులను, సహజ వారసత్వాన్ని, విలువైన కట్టడాలను పరిరక్షించాలన్నారు.

## జనం.. జగన్.. ప్రభంజనం

కార్యక్రమంలో ఎంపి విజయసాయిరెడ్డి, వైసిపి జిల్లా అద్యక్షుడు వైవి. సుబ్బారెడ్డి, అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంటరీ కోఆర్డినేటర్ వరుదు కల్యాణి, విశాఖ నగర పార్లమెంటరీ కోఆర్డినేటర్ తైనాల విజయకుమార్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు, నర్సీపట్నం సమన్వయకర్త, పెట్ల ఉమాశంకర్ గణేష్, విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు, చోడవరం సమన్వయకర్త ధర్మశ్రీ, అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్, భీమిలి నియోజకవర్గ సీనియర్ నాయకుడు శ్రీనివాస రెడ్డి, విశాఖ నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి, పసుపులేటి ఉషాకిరణ్, సిటీ జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనురాధ, నర్సీపట్న నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నగర మహిళా నాయకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాదయాత్రలో చేతివాటం

ప్రజానీకం తరలివస్తున్నారు. తమ నాయకుణ్ని చూసి చిరునవ్వుతో పలకరిస్తూ, తమ సమస్యలను చెప్పుకునేందుకు వెళుతున్న సామాన్యులకు కొన్ని సందర్భాలలో చేదు అనుభవాలు ఎదరౌతున్నాయి. జగన్ పాదయాత్రలో గుంటవద్ద నక్కవలె కాచుకు కూర్చున్న కొంతమంది అగంతకుల చేతివాటంతో అభిమానుల జేబులు ఖాళీలవుతున్నాయి. ప్రియతమ నేతను కలుసుకోవాలనే

ఉత్సుకతతో జనాల మధ్యకు వెళ్లే సమయం చూసుకుని ఆ రద్దీలో ధన, వస్తు రూపాలలో దొంగలు చేతికి అందినకాడికి దోచుకుంటున్నారు. ఆ రద్దీ నుండి బయటపడే లోపు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. బయటకు వచ్చి చూసేసరికి నష్టం జరగడంతో ఎవరికీ చెప్పుకోలేని బాధను అభిమానులతో పాటు ముఖ్య నాయకులకూ తప్పడం లేదు.

ఉదాహరణకు ఉత్తరాంధ్ర పర్యటన మొదటి రోజులో భాగంగా తమ నేతకు స్వాగతం పలికేందుకు గ్రేటర్ విశాఖ 37వ వార్డు నుండి తరలి వెళ్లిన పాలమరశెట్టి గోపి అనే అభిమాని పర్స్‌ను అగంతకులు కాజేశారు. రద్దీ నుంచి బయటపడేలోపే ఈ సంఘటన జరగడంతో బాధపడడం తప్ప ఏమీ చేయలేక నిస్సహాయుడిగా ఉండిపోయారు. ఇప్పటికైనా ఈ యాత్రలో చేతివాటందారులు (అసాంఘిక వ్యక్తులను) గుర్తించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైకాపా అభిమానులు కోరుచున్నారు.

## ఏడు సిద్ధాంతాలు .. 12 హామీలు..



పర్యటనలు చేస్తున్న పవన్.. తాజాగా పార్టీ మేనిఫెస్టో (దార్శనిక పత్రం) విడుదల చేశారు.

ఇందులో ఏడు సిద్ధాంతాలు, 12 హామీలను పొందుపర్చారు. పవన్ పొందుపరిచిన సిద్ధాంతాలు.... కులాలను కలిపే ఆలోచనా విధానం, మత ప్రస్తావన లేని రాజకీయం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను కాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతిపై రాజీలేని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం అని పేర్కొన్నారు.

ఇక హామీల విషయంలో రెండు రోజుల కిందట స్పష్టంచేసిన అంశాలనే పొందుపరిచారు. తాము అధికారంలోకి వస్తే మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు, ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని అన్నారు. రేషన్‌కు బదులు మహిళల ఖాతాల్లో రూ.2500-3500 వరకు నగదు జమ, బీసీలకు అవకాశాన్ని బట్టి రాజకీయంగా 5 శాతానికి రిజర్వేషన్ల పెంపు, చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కాపులకు 9వ షెడ్యూల్ ద్వారా రిజర్వేషన్ల కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సామరస్య పరిష్కారం, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల విద్యార్థులకు వసతిగృహాలు, ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ విధానాలు అమలు చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దుచేసి, వృద్ధుల కోసం ప్రభుత్వ ఆశ్రమాలను ఏర్పాటు చేయనున్నట్టు మేనిఫెస్టోలో స్పష్టం చేశారు.

మహోన్నత వ్యక్తులు, మేధావులు ఎన్నో ఏళ్లు శోధించి, మధించి రూపొందించిన రాజ్యాంగ ప్రవేశికకు రాజకీయ పార్టీలు తూట్లు పొడిచాయని, సంపూర్ణమైన అభివృద్ధి నుంచి ప్రజలను దూరం చేశారని పవన్ ఆరోపించారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగానూ ప్రజలను విడదీశారని, కులమతాల పేరుతో బేధాలను సృష్టించి, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాలరాశారని జనసేనాని వ్యాఖ్యానించారు. చెప్పింది చేయం.. చేసింది చెప్పమనే రీతిలో వంచన రాజకీయాలతో దేశాన్ని ఏలుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా మేనిఫేస్టోలను ప్రకటించే రాజకీయ పార్టీలు వాటిని ఎన్నికల అనంతరం మొక్కుబడిగా కూడా అమలు చేయకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు.

***జనసేన పార్టీ***

ఏడు సిద్ధాంతాలు ఇవే..

(1) కులాలను కలిపే ఆలోచనా విధానం
(2) మతాల ప్రస్తావన లేని రాజకీయం
(3) భాషలను గౌరవించే సంప్రదాయం
(4) సంస్కృతులను కాపాడే సమాజం,
(5) ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం
(6) అవినీతిపై రాజీలేని పోరాటం
(7) పర్యా వరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం,

***మేనిఫెస్టోలో మచ్చుతునకలంటూ హామీలు:***

1. మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు
2. గృహిణులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు
3. రేషన్‌కు బదులు మహిళల ఖాతాల్లో రూ.2500-3500 మధ్య నగదు జమ
4. బీసీలకు అవకాశాన్ని బట్టి రాజకీయంగా 5శాతానికి రిజర్వేషన్ల పెంపు
5. చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు
6. కాపులకు 9వ షెడ్యూల్ ద్వారా రిజర్వేషన్ల కల్పన
7. ఎస్సీ వర్గీకరణకు సామరస్య పరిష్కారం
8. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కార్పొరేషన్
9. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల విద్యార్థులకు వసతిగృహాలు
10. ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ విధానాలు అమలు
11. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దు
12. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆశ్రమాలు కాగా, తాము మేనిఫెస్టోలో ఇచ్చిన అంశాలకు కట్టుబడి ఉంటామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## ఈనెల 18వ తేదీన జెడ్పీ స్థాయీ సంఘ సమావేశం

విజయనగరం: ఈనెల 18వ తేదీన జెడ్పీ స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తునట్లుజిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి టి.వేంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు వ్యవసాయ కమిటి, 12 గంటలకు మహిళా, శిశు సంక్షేమ కమిటి, 12.30 గంటలకు సాంఘీక సంక్షేమ కమిటి సమావేశాలు ఉప ముఖ్య కార్యనిర్వాహాణాధికారి కార్యలయంలో జరుగుతాయని తెలిపారు. 11 గంటలకు పనుల స్థాయి, 11.30 గంటలకు ప్రణాళిక మరియు ఆర్థిక కమిటి, 12 గంటలకు గ్రామీణాభివృద్ధి స్థాయి కమిటి, 12.30.గంటకు విద్యా మరియు వైద్య సేవల స్థాయి కమిటి సమావేశాలు జెడ్పీ సమావేశ భవనంలో జరగుతాయని ఆయన వివరించారు.

## అచ్చెర్ల గ్రామంలో పర్యటించిన డాక్టర్ సత్యవతి



అనకాపల్లి : కశింకోట మండలం అచెర్ల గ్రామంలో మంగళవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్యవతి పర్యటించారు. డెంగ్యూ జ్వరాలు ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. అధికారులకు డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దోమలు విపరీతంగా పెరిగాయని 150 మీటర్లు పైబడి నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి రాజు , జన్మభూమి కమిటీ సభ్యులు భూషణం ,బి శ్రీను బి నాయుడు ,తాళ్లపాలెం పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి కులస్తులకు రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



భీమునిపట్నం : తగరపువలస సి.జె.ఎం.వెల్ ఫేర్ సెంటర్ లో అంబేద్కర్ యువసేన ,రెల్లి నిరుద్యోగుల సంక్షేమ సంఘం ఆద్వర్యం లో సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిదిగా సినియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఈ.ఎ.ఎస్. శర్మ హాజ రయ్యారు ఆయన మాట్లాడుతూ దళితులన్నా ఎస్,సి. లన్నాప్రభుత్వం కి గాని అదికారులకు గాని మాల మాదిగ సామజిక వర్గాలనే గుర్తిస్తున్నారని రెల్లీ లని దళితులు గా పరిగనించడం లేదని అందువల్ల రెల్లి లకు రాయతీలు లేవి అందడం లేదని అన్నారు.రెల్లి కులస్థులలోనిరక్ష్యరాస్యత ఎక్కు వని వీరు కూలీలుగా, వ్యవసాయ కార్మికులుగా,కౌలురైతులు గా బ్రతుకు తున్నారని వీరిలో అదిక శాతం ప్రజలు మున్సిపాల్టీల్లో ,పంచాయతీ ల లో పారిశుద్య కార్మికులు గా వుంటున్నారని వీరికి ప్రభుత్వం పరంగా రాయతీలు ఏవి అందడం లేదని అందుకే వీరి కొరకు ప్రభుత్వం రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెల్లి ఫెడరేషన్ అద్యక్షులు మంగళగిరి.ప్రసాద్ మాట్లాడుతూ రెల్లి, దళితులకు విద్య,ఉద్యోగ ,ఉపాది రాజకీయ రంగాలలో వెనుకబడి పోయారని చివరకి దళిత సాహిత్యం లో కూడా రెల్లీ ల ప్రస్తావన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ రెల్లి లు మామిడి ,జీడి తోటలను కౌలకు తీసుకొని కాపు కాస్తుంటారని రోడ్ల పై పళ్ళ కాయలు అమ్ముకునే చిరు వ్యాపారులని వీరికి ఎస్.సి. కార్పొరేషన్ లోన్ లు అందడం లేదని అన్నారు.అంబేద్కర్ యువసేన అద్యక్షులు కస్తూరి వెంకటరావు మాట్లాడుతూ రెల్లిలు అంబేద్కర్ ఆలోచనా విదానంలో పయనించాలని ఆ మహనీయునిలా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. రెల్లి కార్పొరేషన్ సాదించేందుకు ప్రాంతాల వారీగా రాష్ట్ర వ్యాప్తం గళం విప్పి ప్రభుత్వం పై వత్తిడి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఉత్తమ్ కుమార్, మీసాల. గురునాధరావు,ఎస్.అప్పారావు,ఇంటి గోవింద్ తది తరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం తాళ్ళవలస ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బి.వి రమణ తన స్వంత ఖర్చుతో తెలుపు రంగు దుస్తులు పంపిణీ చేశారు. 350 మంది విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం రోజున వేసుకునేందుకు ఈ దుస్తులు పంపిణీ చేశారు. ఈ దుస్తులు భీమిలి ఎస్.ఐ.వాసు నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్య క్రమంలో పి.వి.ఎన్ ఆచా ర్యులు, డాక్టర్ ఎన్.ఎల్.రావు, భాగం గోపాలరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలలు, మహిళల పట్ల వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడేవారికి

# కఠిన జైలుశిక్ష, ఉరిశిక్షలు విధించే చట్టాలు అమలులోకి వచ్చాయి

### రాష్ట్ర మహిళా కమిషనర్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి



విశాఖపట్నం: బాలలు, మహిళల పట్ల వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడేవారికి కఠిన జైలు శిక్షతో పాటు ఉరిశిక్షలు కూడా విధించే చట్టాలు అమలులోకి వచ్చాయని రాష్ట్ర మహిళా కమిషనర్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి హెచ్చరించారు. మంగళవారం ప్రముఖ హోటల్‌లో విజయనగరం, విశాఖపట్నం బాలల సంరక్షణ కేంద్రాల (సీపీఐ) నిర్వాహకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి అంశంపై కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమన్నారు. రాష్ట్ర మరియు దేశవ్యాప్తంగా అమాయక బాలలు, మహిళలపై హింసాత్మక, లైంగిక అత్యాచార సంఘటనలు పెచ్చుమీరుతున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు, మిషనరీలు, ఛారిటీలలో, ఆశ్రమాలలో ఇటువంటి సంఘటనలు ఎక్కువగా జరుగుచున్నాయన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చట్టానికి లోబడి ఏవిధంగా పనిచేయాలన్న విషయాలను అవగాహన కల్పించాలన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాల చైర్‌పర్సన్ గంటా హైమావతి మాట్లాడుతూ అన్ని జిల్లాలలోను సిసిఐ కార్యక్రమాలను ప్రభుత్వం తరపున చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిమిది వందలకు పైగా బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయి వున్నాయని ఈ కేంద్రాలలో సుమారు 25వేల మందికి పైగా బాలలు ఆశ్రయం పొందుతున్నారన్నారు. సుప్రీంకోర్టు జువైనల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం ప్రతి ఒక్క స్వచ్ఛంద సంస్థ ఆగస్టు 31వతేదీ లోపల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేనిపక్షంలో సంబంధితులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జెసి 2 డా.సిరి మాట్లాడుతూ విశాఖలో 93 బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రె వున్నాయన్నారు. ఇంకా రిజిస్ట్రేషన్ కాని సంస్థలు వుంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందిగా సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో...

విశాఖ, విజయనగరం, సిడబ్ల్యూసి చైర్ పర్సన్‌లు శ్యామలారాణి, లక్ష్మణరావు, సభ్యులు అప్పారావు, సునందా, విజయనగరం, విశాఖజిల్లాల బాల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులకు గ్రామపంచాయితీలపై పూర్తి అధికారులు ఉంటాయి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ప్రత్యేక అధికారులకు గ్రామ పంచాయితీలపై పూర్తి స్థాయి అధికారాలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరై గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు నిర్వహించాల్సిన విధులు, గ్రామాల సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖజిల్లాలో 925 గ్రామ పంచాయితీలు ఉన్నాయని, వాటిలో 903 గ్రామ పంచాయితీలకు 183 మంది ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటుల వినియోగం, ఒడిఎఫ్ ప్లస్, ఘన వ్యర్థాల నిర్వహణ, హరిత గ్రామాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సంవత్సరంలో నాలుగుసార్లు గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో కల్యాణ చక్రవర్తి, వేణుగోపాల్, సత్యసాయి శ్రీనివాస్, గీతాదేవి, కృష్ణకుమారి, చిన్మయిదేవి తదితరులు నిర్వహించాల్సిన విధులను వివరించారు. ఈ సదస్సులో జిల్లాలోని మండలాభివృద్ధి అధికారులు, మండల తహశీల్దార్లు, మండల విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో అనువుగా కల్యాణ మండపం



మాధవధార : మాధవధారలో గల మాధవస్వామి కళ్యాణ మండపంలో 6 రెండు టన్నుల ఎసిలు, రి సౌండ్‌ను నియత్రించేదుకు ఎకో ప్రూఫ్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ రూ. 30 లక్షల వ్యయంతో ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు కొబ్బరికాయ కొట్టి మంగళవారం మాధవస్వామి కళ్యాణ మండపంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేదలు నిత్యం శుభాకార్యాలను ఎక్కువగా ఈ కళ్యాణ మండపంలో జరురుకుంటారని, ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉత్తర నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తర నియోజక వర్గం ఫరిదిలో కమ్యూనిటి హాల్‌ల నిర్మాణాలు అదేథంగా రోడ్లు, కాలువలు వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మధుసూధ నరావు, ఎఈ గుప్త, నగర తెలుగు యువత ఉపాధ్యాక్షుడు సనపల వరప్రసాద్, స్థానిక బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు పాటించడం ద్వారా స్వచ్ఛనగరంగా రూపొందిద్దాం - కమిషనర్ హరినారాయణన్

- **2018 లో కొద్ది తేడాతో ర్యాంక్ కోల్పోయాం**
- **2019 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడు బదులు నాలుగు పెరామీటర్లు**
- **4000 మార్కులకు బదులు 5000 మార్కులుగా నిబంధన**
- **అందరు సమిష్టి కృషితో ఉత్తమ ఫలితం**
- **ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛత పట్ల అవగాహన**
- **సోర్స్ సెగ్రిగేషన్, డోర్-టు-డోర్ లలో వెనుక బడ్డాం**



విశాఖపట్నం : స్వచ్ఛ భారత్ మిషన్ 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు, పెరామీటర్స్ రూపొందించినందున వాటిని పాటించడం ద్వారా విశాఖను స్వచ్ఛ నగరంగా రూపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ ఫలితాలు, 2019 నిబంధనలపై మంగళవారం స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. 2018 లో 3 పెరామీటర్లును అసెస్ చేసేవారని, 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ కు 4 పెరామీటర్లు అమలు చేయడం ద్వారా 5000 మార్కులు అసెస్ చేస్తారని పేర్కొన్నారు. ర్యాంక్ సాధన లక్ష్యం కాకుండా ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛత పట్ల అవగాహనతో స్వచ్ఛత సాధించడం లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. సోర్స్ సెగ్రిగేషన్, డోర్-టు-డోర్ చెత్త సేకరణ ద్వారా స్వచ్ఛ నగరంగా విశాఖ రూపొందుతుందని అభిప్రాయపడ్డారు. సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్ 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ ఫలితాలు, 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల గురించి వివరించారు. స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు కన్వీనర్ ప్రొ.వి.బాల మోహన్‌దాస్, డా.షిరీన్ రెహమాన్, ప్రొఫెసర్‌జి.యస్.ఎన్.రాజు, వి.వి.రమణమూర్తి, పి.ఎల్.కె.మూర్తి, సాంబశివరావులు మాట్లాడుతూ ఒక్కో జోన్‌ను అంబాసిడర్స్ దత్తత చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తే విజయం సిద్దిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో ప్రజలను భాగస్వామ్యం, చైతన్యవంతం చేయడం ద్వారా లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్. మూర్తి, టి.సకలారెడ్డి, యస్.యస్‌వర్మ, జోనల్ కమిషనర్లు పి.నల్ల నయ్య, బి.చిట్టిబాబు, పి.రాము, దుర్గాప్రసాద్, నరశింహమూర్తి, సత్యనారాయణ, వి.చక్రధర్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం



అనకాపల్లి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించు కుని వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగరం జివిఎంసి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు దేశ భక్తి గీతాల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి బహుమతి ప్రధానంచేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కన్నూరు యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం

పరవాడ: అనకాపల్లివ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ జన్మదినం సందర్భంగా పరవాడ మండలము తాణాం గ్రామంలో కన్నూరు యువసేన ఆధ్వర్యంలో లయన్స్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం వారి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసామని కన్నూరు యువసేన ప్రతినిధులు తెలిపారు. లయన్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఈ రక్తాన్ని సేకరిస్తారని పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



పరవాడ: జివియమ్‌సి యాభై ఐదోవ వార్డులో పలు అబివృద్ది కార్యక్రమాలునుప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా స్దానికశాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, జివియంసి కమీషనర్ హరినారాయణపలు అభివృద్ధి పనులును ప్రారంభించారు. ముందుగా జూజుల వానిపాలెం పరిదిలో గలఅరవైలక్షలువెచ్చించి నిర్మంచిన కళ్యాణమండపమును ప్రారంభించారు. అనంతరముపదిలక్షలు వెచ్చించిన సిసిరోడ్డును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లాప్రాదేశికసభ్యులు పైల జగన్నాధరావు, పెందుర్తినియోజకవర్గ ఇనచార్జిబండారు అప్పలనాయుడు, యాభై ఐదోవవార్డు అద్యక్షులుపాలఅచ్చిల నాయుడు, రౌతుశ్రీనువాసురావు,మాదంశెట్టినీలబాబు,కర్రిశ్రీను వాసురావు మండలములో గలనాయకులు, కార్యకర్తలు మరియు జివియంసి అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ లక్ష్మీనగర్ లో మంగళవారం పుస్తకాల పంపిణి కార్యక్రమం జరిగింది .నగర టిడిపి కార్యదర్శి బొమ్మిడి ( రమణ )శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు .ఈ మేరకు 1 నుండి 5 తరగతులు చదువుచున్న హై స్కూల్ ప్రైమరీ విద్యార్థులకు ఈ పుస్తకాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా బొమ్మిడి రమణ మాట్లాడుతూ ప్రతి ఏటా తన కుమారుని జష్వంత్ జన్మదిన సందర్భంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని దానిలో భాగంగానే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు ప్రతి ఒక్కరూ సేవా తత్పరత కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

EDUCATION
PASS IN SHORT PERIOD
(for Discontinued A.U)
B.A / B.Com / B.Sc / M.A / M.Com / M.Sc / Diploma / B.Tech/10th /Inter One Sitting
9848721118, 9848731118

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



యానాం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పట్లును చేశారు. మంగళవారం ఉదయం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో వర్షాలవల్ల క్రీడా మైదానం నీరు నిలువ ఉండడంతో వేడుకలకు ఆటంకం ఏర్పడటంతో అత్యవసర పనుల క్రింద ప్రజాపనుల శాఖ ద్వారా ప్రొక్లేన్, కూలీలతో క్రీడా మైదానం ఇసుకతోను, నల్ల కంకరతోను పూర్తిగా నింపి వేడుకలకు ముస్తాబు చేశారు. మరోపక్క బారికేడ్లను క్రీడా మైదానం చుట్టు ఏర్పాట్లుచేశారు. పోలీసు కవాతుకు ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లుచేశారు. ఈ పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావులు పర్యవేక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవేడుకలకు పెరిరోడ్డు, రాజీవ్‌గాంధీ బీచ్‌లోని పలుప్రాంతాలలోని జాతీయ నాయకుల విగ్రహాలకు ప్రభుత్వం కార్యాలయాలకు విద్యుత్ అలంకరణ ఏర్పాటుచేశారు. బుధవారం ఉదయం 8.40 నిముషాలకు జాతీయ పతాకాన్ని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లుచేసినట్లు పరిపాలనాధికారి తెలిపారు.

# నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిచేస్తా

## 17వ వార్డులో నగరదర్శిని, నగర వికాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి




విశాఖపట్నం: 17వ వార్డులో బైరెడ్డి పోతనరెడ్డి ఆధ్వర్యంలో నగరదర్శిని, నగర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పునియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. పెదవాల్తేరులో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల గుర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా వెలగపూడి మాట్లాడుతూ పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడికి రూ. 50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేస్తామని, ఎంవిపి శ్మశాన వాటికకు రూ. 20 లక్షలు కేటాయించామని, పెదవాల్తేరు, అప్పుఘర్, ఎంవిపిలో సిసి రోడ్ల మరమ్మతులు చేస్తామని నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజ్యలక్ష్మీ, గోపీ, నరేంద్ర, వాసు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# 'లైబ్రేరియన్స్ డే'గా నిర్వహించిన

## ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి



పెద్దాపురం: భారతదేశ గ్రంథాలయ శాస్త్రానికి ఆధ్యుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు చల్లా విశ్వనాదం పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్తశివ అధ్యక్షత వహించారు. జి నాగమణి ప్రార్థనతో ప్రారంభమైన సభలో విశ్వనాదం రంగనాథన్ యొక్క జీవిత విశేషాలను పాఠకులకు తెలియజేశారు. చల్లా రామారావు, శివ ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రంథ పాలకునిగా అవార్డును స్వీకరించిన లైబ్రేరియన్ సలాదిసాయి సత్యనారాయణను, అసిస్టెంట్ లైబ్రేరియన్ ఎవిఎస్ నాగేంద్రకుమార్‌లను పాఠకులు, సాహితిస్రవంగి సంస్థవారు సత్కరించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రంధపాలకుని అవార్డు రావటానికి కారణమైన, పాఠకులకు, జిల్లా కార్యదర్శివారికి చైర్మన్‌వారికి కృతజ్ఞతలను సలాదిసాయి సత్యనారాయణ తెలియచేశారు.

# 28న గీతం నర్సింగ్ ప్రవేశ పరీక్ష

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ కోర్సులలో 2018 సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలలో సైన్స్ సబ్జెక్టులతో 45 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచిం చారు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ నర్సింగ్ బ్రిడ్జ్ కోర్సు 45 శాతం ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఆగస్టు 28 వ తేదిన ప్రవేశ ప్రరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.ఆ సక్తి గల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ఌఌ.గ్రణ్టుఎ.వంబ ద్వారా దరఖాస్తులును డౌన్‌లోడ్ చేసుకుని ఆగ్గస్టు 18 వ తేది లోగా గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ కార్యాలయానికి పూర్తి చేసిన దరఖాస్తులను అందే విధంగా పంపాల్సి ఉంటుందని తెలిపారు.

## పెద్దాపురంలో గ్రామ దర్శిని - గ్రామ వికాసం

పెద్దాపురం : పట్టణంలో 19, 20 వార్డులలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప ఆధ్వర్యంలో గ్రామదర్శిని, గ్రామ వికాసం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించారు. అందులో భాగంగా పింఛన్లు, చంద్రన్నబీమ, ఎన్‌టీఆర్ వైద్య సేవలు, డ్వాక్రా ఋణమాఫీ, చంద్రన్న పెళ్ళికానుక, గృహ నిర్మాణం, అన్న క్యాంటీను, 24/7 విద్యుత్ సరఫరా, కాపు, బ్రాహ్మణ, వైశ్య కల్యాణ మండపాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం మొదలగు పలు పథకాలు గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, లిజ్జపురాజ శేఖర్, తాళీబత్తుల సాయి, కాకినాడ రామారావు, బేదంపూడి సత్యనారాయణ, కొరుపూరి రాజు, కె రాజు చైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు. కమీషనర్ శేషాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## భాజాపా కిసాన్ మోర్చా రాష్ట్ర అద్యక్షునిగా వేటుకూరి



కాకినాడ : భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా వేటుకూరి సూర్యనారాయణ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రఅధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ నుండి నియామక ఉత్తర్వులు వేటుకూరి అందుకున్నారు. వేటుకూరి సూర్య నారాయణ రాజు విద్యార్ధి దశలో1990-95 వరకు అఖిలభారతీయ విద్యార్ధి పరిషత్ జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేసారు.1995లో భాజాపాలో చేరి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా,పశ్చిమగోదావరి ఇన్‌చార్జిగా,భాజాపా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర శిక్షణా తరగతుల కన్వీనర్‌గా పనిచేసారు. రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణకు, అఖిల భారత ప్రధాన కార్యదర్శి వారణాసిరామమాధవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు తదితర నాయకులకుఈ సందర్భంగా వేటుకూరి కృతజ్ఞతలు తెలియజేసారు. శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తానని వేటుకూరి తెలిపారు.

## పేద విద్యార్థులకు అందుబాటులో అంబేద్కర్ పాఠశాల

రావులపాలెం :పేద వర్గానికి చెందిన విద్యార్థులను విద్యాపరంగా అభివృద్ధి పదంలోకి తీసుకురావడానికే అంబేద్కర్ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శిరూపస్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధి ఎస్‌సి రామాలయం వద్ద అంబేద్కర్ పాఠశాలను ఎమ్‌పిపి కోట చెల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులు సాయంత్రం 5 నుండి 8 వరకు జరుగు పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వారా సోమయ్య పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధిచేస్తానని ముందుకు రావడంతో ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతిబసు, పి.వి.ఎస్.ఎ. గిరి, ఎమ్. చైతన్య, పి. అమృతరావు, రమేష్‌బాబు, ఎ. శ్రీనివాసరావు, సుబ్బరాజు, అర్జునరావు, వై.వి.ఎస్.ఎన్. బాలాజి, సి.హెచ్ నాగేశ్వరరావు, కుసుమే రాజన్న, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వరుపుల జన్మదిన వేడుకలు

అన్నవరం: తూ.గో.జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మెన్,ఆప్కాబ్ వైస్ చైర్మెన్ అయిన వరుపుల.రాజా జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నవరం టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు ఆధ్వర్యంలో సత్యదేవుని తొలిపావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు చేసారు. అదేవిధంగా గ్రామ శివారు నందు ఉన్న మానసిక వికలాంగుల పాఠశాల నందు పిల్లలకు పండ్లు, ఆట వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీరబాబు,పలివెల.సతీష్, బండారు. సురేష్ మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ గౌ.అధ్యక్షుడు అందె.చిట్టికొండ, టి.సత్యానందం ఆధ్వర్యంలో బిహెచ్ ఎంపిఏ రాష్ట్ర సెక్రటరీ పదిలం.బెన్నబాబు,జిల్లా అధ్యక్షుడు ఇందన.వీర్రాజు, ప్రసాద్, రామకృష్ణ, శివబాబు మరియు అసోసియేషన్ సభ్యులు వరుపుల.రాజాకు పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## పౌష్టికాహారంతోనే ...సంపూర్ణ ఆరోగ్యం



కాకినాడ : ప్రతి ఒక్కరూ విధిగా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంద వచ్చని కార్పొరేటర్ అంబటి క్రాంతి పేర్కొన్నారు.మంగళవారం 7వడివిజన్ పరిధి బర్మాకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బాల సంజీవనీ పౌష్టికాహార సామాగ్రిని ఆమె చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసారు. ఈసందర్భంగా కార్పొరేటర్ క్రాంతి మాట్లాడుతూ గర్భిణీలు, మహిళలు,పిల్లలు ,బాలింతలు, క్రమం తప్ప కుండా అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బాలసంజీవని కిట్లలో ఉన్న ఆహార పదార్థాలు చోడిపిండి, బెల్లం, వేరుశనగ అచ్చులు,కర్జూరం తదితర పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత ఇతర ప్రాణాంతక వ్యాధులు నుండి రక్షించుకోవచ్చన్నారు.హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ప్రభుత్వ ఈపధకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని క్రాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబటి నాని, ప్రసాద్, డ్వాక్రా సంఘం నాయకులు దేవకి,తెదేపా మహిళా నాయకురాలు కుమారి,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లలితాదేవి ,కార్యకర్త సౌభాగ్యలక్ష్మి, సహాయక కార్యకర్త వరలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రీజెన్సీ కార్మికుల నిరాహారదీక్ష, ర్యాలీ



యానాం: రీజెన్సీ సిరిమిక్స్ పరిశ్రమను తెరిపించాలంటూ రీజెన్సీ సిరామిక్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రీజెన్సీ గేటు వద్ద సామూహిక రిలేనిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షను యూనియన్ జనరల్ సెక్రటరీ ఎవివి సత్యనారాయణ, కార్మికులు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజెన్సీ ఘటన జరిగి ఆరు సంవత్సరాలు పూర్తిఅయినా పుదుచ్చేరి ప్రభుత్వం రీజెన్సీ యాజమాన్యం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. పరిశ్రమ మూతపడడంవలన వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. యానాం అభివృద్ధికూడా కుంటుపడిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు , పాలకులు, రీజెన్సీ పరిశ్రమను తెరిపించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కల్పించుకుని యాజమాన్యాన్ని కార్మికలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం కార్మికులు జెండాలు చేతబూని మెట్టకూరు రోడ్డు మార్గంగా పరిపాలనాధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజెన్సీ అక్రమ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలని కార్మికులను విధులలోకి తీసు కోవాలని పోలీసుస్టేషన్‌లో మృతిచెందిన మచ్చ మురళీమోహన్ కుటుంబానికి, పోలీసు కాల్పులలో గాయపడిన 9 మందికి పరిహారం చెల్లించాలని కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో రీజెన్సీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ఆహార పదార్థాలను అలవాటు చేసుకోవాలి

## - గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: చిరుధాన్యాలను తిరిగి ఆహారపు అలవాట్లను చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం ప్రభుత్వ అతిధి గృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ 15వ తేదీ సాయంత్రం బీచ్ రోడ్‌లో వైఎంసిఏ దగ్గర చిరుధాన్యాల ఉత్సవం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం కాకుండా చిరుధాన్యాల వంటకాలను అందించే ఉద్దేశ్యంతోనే ఉన్నారని అన్నారు. అన్న క్యాంటిన్లలలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు చిరుధాన్యాల ఆహార పదార్థాలను త్వరలో ప్రవేశ పెడుతున్నట్లు మంత్రి తెలిపారు.

కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే చిరుధాన్యాల వల్ల అనేక రకాల రోగాల నుండి విముక్తా పొందవచ్చని అన్నారు. మన పూర్వీకులు ఉపయోగించిన ఆహార పద్ధతులను అలవాట్లను తీసుకు రావడానికి మళ్లీ నేటి తరానికి అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సురేష్‌కుమార్ స్వరాజ్ నేచరల్స్ ప్రతినిధి సుబ్రమణ్యంరాజు, ఎపి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు, మిలెట్స్ రాంబాబు ప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటి ముందు ఇంకుడు గోతులు ఏర్పాటు చేసుకోవాలి

## తెన్నేటి విశ్వనాధం సంక్షేమ సంఘం సేవలు అమోఘం

## విశాఖ నగర ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్



మాధవధార: ప్రతి ఒక్కరు ఇంటి ముందు ఇంకుడు గోతులను ఏర్పాటు చేసుకోవాలని ట్రాఫిక్ ఎసిపి కింజరాపు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం 39వ వార్డు తెన్నేటినగర్‌లో గల తెన్నేటి విశ్వనాధం సంక్షేమ సంఘం పార్కులో ఇంకుడుగోతును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రానున్న కాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని అన్నారు. ఇంటి ముందు ఇంకుడు గోతిని త్రవ్వి నీటిని సంరంక్షించాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా కొండ దిగువ ప్రాంతాలలో ఇంకుడు గోతులను ఏర్పాటు చెయ్యడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల సుందరవనంగా తీర్చిదిద్దిన పార్కును ఆయన సందర్శించి పార్కు అభివృద్ధికి కారకులైన తెన్నేటినగర్ తెన్నేటి విశ్వనాధం సంక్షేమ సంఘం అధ్యక్షుడు నంబాళ్ళ ఈశ్వరరావు, నగర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సనపల వర ప్రసాద్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు యువత కార్యదర్శి సనపల వరప్రసాద్, తెన్నేటి విశ్వనాధం సంక్షేమ సంఘం అధ్యక్షుడు నంబాళ్ళ ఈశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ గుప్త, జిఎన్.రెడ్డి, కూర్మారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లాలో జగన్ ప్రజా సంకల్పయాత్ర దృశ్య మాలిక


















మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాఠకులకు, ప్రకటనకర్తలకు
**స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**











Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

తరువాయి 2లో..

ధర్మవిజయం
పరిపూర్ణానంద స్వామికి హైకోర్టులో ఊరట
నగర బహిష్కరణ ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్: శ్రీపీఠాధిపతి పరిపూర్ణానంద స్వామికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై తెలంగాణ ప్రభుత్వం విధించిన హైదరాబాద్ నగర బహిష్కరణను ఎత్తివేస్తూ ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

శ్రీరాముడిపై సినీ విమర్శకుడు కత్తిమహేశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చౌటుప్పల్ నుంచి యాదాద్రి వరకు పరిపూర్ణానంద స్వామి చేపట్టిన పాదయాత్రకు రాచకొండ పోలీసులు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. ఆయన్ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. కొద్దిరోజుల తర్వాత ఆయనపై హైదరాబాద్ నగర బహిష్కరణ వేటు వేశారు. గతేడాది ఓ సభలో ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని.. అందువల్లే బహిష్కరణ విధిస్తున్నట్లు పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అనంతరం ఆయన్ని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు తరలించారు.

అయితే తెలంగాణ ప్రభుత్వం తనపై విధించిన నగర బహిష్కరణను సవాల్ చేస్తూ పరిపూర్ణానంద స్వామి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం ఆయనపై నగర బహిష్కరణ ఎత్తివేస్తూ మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కత్తి మహేశ్‌పై హైదరాబాద్‌లో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. దీనిపై సమీక్షించిన తెలంగాణ పోలీసులు ఆయనపై నగర బహిష్కరణ విధించిన సంగతి తెలిసందే. దీంతో కత్తి మహేశ్‌ను స్వస్థలమైన ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు తరలించారు.

మోదీ నిజాలు మాట్లాడాలి
స్వాతంత్ర్య దినోత్సవం రోజైనా ప్రసంగించాలి
ఏపీ మంత్రి కాలువ శ్రీనివాసులు

అమరావతి: దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీ మంత్రి కాలువ శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజైనా మోదీ నిజాలు మాట్లాడాలని అన్నారు. మోదీ పాలనలో దేశం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని మంత్రి విమర్శించారు. ఆర్థిక నేరస్తులు విదేశాలకు పారిపోతున్నా పట్టించుకోవడం లేదని, విజయసాయిరెడ్డి లాంటివాళ్ళకు పీఎంవోలో ఏం పని అని ఆయన ప్రశ్నించారు. విదేశాల నుంచి బ్లాక్‌మనీ తెస్తామన్న హామీ ఏమైందని మంత్రి నిలదీశారు. ప్రచార అర్భాటం కోసం నాలుగేళ్ళలో మోదీ ప్రభుత్వం రూ. 4,343 కోట్లు ఖర్చు చేసిందని కాలువ శ్రీనివాసులు ఆరోపించారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన
300 మంది సైనికులు
దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పు

న్యూఢిల్లీ : దేశంలో మునుపెన్నడూ లేని పరిణామం జరిగింది. దాదాపు 300 మంది సైనిక దళాల సిబ్బంది మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలవుతున్న ప్రాంతాల్లో సైనిక కార్యకలాపాలకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లను నమోదు చేస్తుండటాన్ని వీరంతా సవాల్ చేశారు. అత్యంత కల్లోలిత, తిరుగుబాటు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తున్నవారికి వ్యతిరేకంగా కేసులను నమోదు చేయడం వల్ల, దాని పర్యవసానంగా సివిల్ పోలీసులు, సీబీఐ దర్యాప్తు చేయడం వల్ల తమకు పెద్ద ఎదురు దెబ్బ తగులుతోందని, సైనిక దళాలకు భారీ ఆటంకంగా నిలుస్తోందని కోర్టుకు తెలిపారు. ఇటువంటి ప్రాసిక్యూషన్లు మిలిటరీ, పారా మిలిటరీ దళాల ఆత్మస్థయిర్యాన్ని తగ్గిస్తాయన్నారు. అంతేకాకుండా దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా నిలుస్తాయని తెలిపారు.

మణిపూర్, జమ్మూ-కశ్మీరు వంటి రాష్ట్రాల్లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలవుతోంది. ఈ రాష్ట్రాల్లో సైన్యం నిరంతరం పని చేస్తూ ఉంటుంది. వీరిపై నకిలీ ఎన్‌కౌంటర్లు, మితిమీరిన బలప్రయోగం ఆరోపణలతో కేసులను నమోదు చేస్తున్నారు. కొన్ని కేసుల్లో దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. అయితే మంగళవారం సైనికులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ నెల 20న విచారణ జరుపుతామని ప్రకటించింది.

ఛత్తీస్‌గఢ్ గవర్నర్
బలరామ్‌జీ కన్నుమూత

ఛత్తీస్‌గఢ్‌: ఛత్తీస్‌గఢ్ గవర్నర్ బలరామ్‌జీ దాస్ టాండన్ ఇకలేరు. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్సపొందుతూ రాయ్‌పూర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆస్పత్రిలో మంగళవారం మధ్యాహ్నం కన్నుమూశారు. కొద్దిరోజుల క్రితం ఆయనకు గుండెపోటురాగా.. ఆస్పత్రిలో చికిత్సపొంది కాస్త తేరుకున్నారు. మళ్లీ ఇంతలోనే పరిస్థితి విషమించి ప్రాణాలు విడిచారు. బలరామ్‌జీ మృతిపట్ల ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గవర్నర్‌గా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేమన్నారు సీఎం. ఆయన మృతి వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటన్నారు. అలాగే ప్రభుత్వం వారంపాటూ సంతాప దినాలుగా ప్రకటించింది.

బలరామ్‌జీ దాస్ టాండన్ 1927 నవంబర్ 1న పంజాబ్‌లో జన్మించారు. అమృత్‌సర్‌లో కార్పొరేటర్‌గా గెలిచి ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తర్వాత బీజేపీలో ఆయన కీలక పదవుల్లో ఉన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండేళ్లు పంజాబ్ బీజేపీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అంతేకాద్ జన్‌సంఘ్ స్థాపించినవారిలో ఈయన కూడా ఒకరట. అంతేకాదు దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు 1975 నుంచి 1977 వరకూ జైలు జీవితం గడిపారు. రాజకీయాలే కాదు ఆటల్లో కూడా బలరామ్‌జీకి ప్రావిణ్యం ఉంది. ఆయన వాలీబాల్, స్విమ్మింగ్, కబడ్డీ బాగా ఆడేవారట. బలరామ్‌జీ 2014లో ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.